www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శుక్రవారం

23 మే 2025



MAHENDAR MANDALA



ASHOK SARVU




## చి.క్రాంతిరెడ్డి
## వివాహము
## చి.ల.సౌ. బింధురెడ్డి

## వివాహ మహోత్సవ
# శుభాకాంక్షలు

### వివాహ మహోత్సవము

ఒంటరి జీవితానికి స్వస్తి పలికి ,
తుంటరి అమ్మాయిని జంటగా చేర్చుకొని ,
నీ ఆనందం లోనూ , నీ ఆలోచనలోనూ ,
నీ కష్టం లోనూ, నీ నష్టం లోనూ నీకు తోడుగా ,
దేహాలు రెండు అయినా ఒకే మనసుగా,
ఒకే మనిషిగా బ్రతకడానికి తొలి అడుగైన పెళ్లికి ,
నీ అడుగులు కదులుతున్న వేళ ,
నీకు అన్నీ శుభాలు జరగాలని కోరుకునే నీ ఆత్మీయ మిత్రులు...



# ఆందోళన వద్దు... ప్రతి గింజ కొంటాం

## కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్** : భారీ వర్షం కారణంగా ఖానాపూర్ మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసిగురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వర్షంతో ధాన్యం తడవడంతో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు. ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధిక తూకంతో కొనుగోళ్లు జరిపితే సంబంధిత నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధాన్యం శుభ్రపరిచి, ఎండబెట్టే ఏర్పాట్లు చేయాలని, కొనుగోళ్లను వేగవంతం చేసి వెంటవెంటనే మిల్లులకు తరలించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంఎల్ఏ బొజ్జు పటేల్ మాట్లాడుతూ వర్షాలతో ధాన్యం తడవడం బాధా కరమని, కొనుగోళ్లను వేగవంతం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం పూర్తిగా రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. అధిక తూకాలు వేయడం, తక్కువ ధరలకు కొనుగోలు చేయడం వంటి పరిస్థితులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, సివిల్ సప్లై డి ఎం సుధాకర్, తహసీల్దార్ సుజాత, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగపంపిణి..

## ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యం

**కలం జ్యోతి, మల్యాల** : చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ముత్యంపేటలోని కొండగట్టు ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా సర్గీయ పొన్నం సత్తయ్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణి కార్యక్రమన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో కొండగట్టు ఆలయ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ , దారం అదిరెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి , రాజనర్సింగరావు , కంచర్ల లక్ష్మణ చారి , సంతా ప్రకాష్ రెడ్డి , నేరెళ్ల సతీష్ రెడ్డి , కోరేపు వెంకటేష్ ,కంటే అరుణ్ , కిషన్ రెడ్డి , కటకం వినయ్ ,కొట్టేపల్లి బాబు , చిరుత మారుతి తదితరులు పాల్గొన్నారు .



# కన్నుల పండువగా పెద్దజయంతి ఉత్సవాలు

### ఆలయ ఈవో.. శ్రీకాంత్‌రావు

- ఆలయ అర్చకులు...
- ప్రశాంతంగా కొండగట్టు హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు ..
- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యం





**కలం జ్యోతి, మల్యాల** :కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో జరుగుతున్న హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలు సందర్భంగా స్వామి వారి మూల విరాట్ కు, భద్రాద్రి ఆలయం నుండి వచ్చిన పట్టు వస్త్రాలను స్వామివారికి పూలమాలతో,పండ్లతో స్వామి వారిని అలంకరించారు. నేటితో పెద్ద జయంతి ఉత్సవాలు ఈరోజుతో ముగియానున్నాయి . యాగశాలలో ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకించి, హోమం , ప్రత్యేక పూజలు, ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో, ప్రధాన అర్చకులు జితేందర్, ఉప ప్రధాన అర్చకులు చిరంజీవి, మారుతి, కపిందర్, రాము, వేదమంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 20న ప్రారంభమైన ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.

3లో



# కన్నుల పండువగా పెద్దజయంతి ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాల నుంచి దీక్షపరులు , సాధారణ భక్తులు లక్షలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని,. ఇరుముడులు అప్పజెప్పారు . అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీక్ష విరమణ మండపం వద్దకు దీక్ష పరులు చేరుకొని , దీక్ష విరమణ చేశారు. అనంతరం స్వాములు తలనీలాలు సమర్పించి, కోనేరులో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు .



### స్వామివారికి ప్రత్యేక పూజలు.. ఎమ్మెల్యే

హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా గురువారం రోజున చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వామివారిని దర్శించుకుని , స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు శాలతో సత్కరించిన తదుపరి ఆలయ అర్చకులు కపిందర్ ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు ఆలయ పరిసరాల్లోని కోనేరును కళ్యాణకట్టను, దీక్ష విరమణ మండపాన్ని ఎమ్మెల్యే పర్యవేక్షించారు .

### ప్రశాంతంగా ఉత్సవాలు : కలెక్టర్ సత్యప్రసాద్. ఎస్పీ అశోక్

బుధవారం అర్ధరాత్రి 12 గంటల నుంచి దీక్షపరులు తండోపతండాలుగా మాలవిరమణ చేయడానికి తరలివచ్చారు . దీక్ష స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ యంత్రాంగానికి , అధికారులకు, సూచనలు ఇస్తూ , సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తూ, ఇబ్బంది కలగకుండా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ , జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, శ్రీకాంత్ రావు , రఘునందన్ , తహసిల్దార్ మునీందర్ , అధికారులు , సిబ్బంది, సీఐ నీలం రవి , ఎస్సై నరేష్ కుమార్ , తదితరులు పర్యవేక్షించారు.





### గీసుగొండలో..

**కలంజ్యోతి, గీసుగొండ :**మండలం కోనాయమాకుల గ్రామంలోని శ్రీ శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించార. కార్యక్రమంలో అర్చకులు ఘన స్వాగతం పలికారు. భక్తులకు ఇలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని ఆలయ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు పార్టీ కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే దొంతి

**కలం జ్యోతి, నర్సంపేట :** రాష్ట్ర ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని గురువారం నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి గారు కలిసి నియోజకవర్గంలో అకాల వర్షంతో దాదాపు 4 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిందని , అట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ గా పరిగణించి ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మంత్రి గారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,వరంగల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.



# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**కలం జ్యోతి, చెన్నారావుపేట :**శంకర కంటి ఆసుపత్రి, ప్రగతి సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో చెన్నారావుపేట గ్రామపంచాయతీ ఆవరణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాను జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో భాగంగా 72 మందికి గాను కంటి పరీక్షలు చేయగా 24 మందికి ఆపరేషన్ అవరమని గుర్తించారు. వారిని శంకర కంటి ఆసుపత్రి యాజమాన్యం హైదరాబాద్ కు తీసుకోని వెళ్లి ఆపరేషన్ చేసి శనివారం పంపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రగతి సేవ సమితి నెక్కొండ మండల కోఆర్డినేటర్ కంజర్ల కొమ్మాలు ఏరియా మేనేజర్ దుగ్గి స్రవంతి సౌరపు సుధాకర్ పాల్గొన్నారు.



# దళితుల ఆశాజ్యోతి భాగ్య రెడ్డి వర్మ

## అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**కలం జ్యోతి, నిర్మల్ :** దళిత మహిళలు, విద్యార్థుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు ఎం.భాగ్యరెడ్డి వర్మ అని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కొనియాడారు. భాగ్య రెడ్డి వర్మ 137వ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, ముఖ్యంగా దళిత మహిళల విద్యాభివృద్ధికి భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషి అపూర్వమన్నారు. ఆయన స్థాపించిన బాలికల పాఠశాలలు, విద్యాసంస్థలు దళితులకు వెలుగుల పతాకంగా నిలిచాయని కొనియాడారు. మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. వారి ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. వీటి ద్వారా యువతలో సమాజ సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. వర్మ ఆశయాలను నెరవేర్చే దిశగా చొరవ చూపాల అదనపు కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అభివృద్ధి శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, శంకర్, మోహన్ సింగ్, నరసింహ రెడ్డి, దళిత సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పీ కార్యాలయంలో....**

భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఎస్పీ జానకి షర్మిల వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**కలం జ్యోతి, గీసుగొండ :** గీసుగోండ మండల కేంద్రంలోని కొనయమాకుల రైతు వేదికలో గీసుగోండ,సంగెం మండలాల మరియు 15,16,17 డివిజన్ల కు చెందిన 74 మంది లబ్ధిదారులకు 74లక్షల 8వేల584 రూ విలువ గల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నామని ,పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్షమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత సంక్షేమ పథకాలకి ఇస్తుందని,ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని అన్నారు.నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500రూ గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ, రేషన్ కార్డులు పంపిణీ, భరోసా తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు.పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలుపరిచే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార పార్టీ నాయకులు చాడ కొమురరెడ్డి.పిసిసి అధ్యక్షులు భీమా గాని సౌజన్య మండల పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్, కార్యకర్తల. లబ్ధిదారులు. పాల్గొన్నారు.

# థగ్ లైఫ్ జూన్ 5న విడుదల





కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'థగ్ లైఫ్' మూవీ కేవలం యాక్షన్ కే పరిమితం కాలేదనేది ట్రైలర్ చూసినప్పుడే అర్థమైపోతోంది. తాజాగా విడుదలైన సెకండ్ సింగిల్ చూడగానే ఇందులో కుర్రాళ్ళను కట్టిపడేసే సాంగ్స్ కూడా ఉంటాయనేది తెలిసొచ్చింది. ఆస్కార్ విజేత ఏ. ఆర్. రెహమాన్, మణిరత్నం కలిస్తే ఆ మ్యూజిక్ మ్యాజిక్ వేరే రకంగా ఉంటుంది. అది చాలా రోజుల తర్వాత 'థగ్ లైఫ్' మూవీలోని కనిపించింది.ఆ మధ్య వచ్చిన 'థగ్ లైఫ్' మూవీ ట్రైలర్ ను చూసిన వారిలో కొందరు అందులోని కమల్ , అభిరామి లిప్ లాక్ సీన్స్ చూసి 'ఈ వయసులో ఇదే పని' అని పెదవి విరిచారు. అలానే... కమల్ , త్రిష మధ్య ఉన్న ఇంటిమేసీ సీన్స్ చూసి సమ్ థింగ్ ఫిషీ అనుకున్నారు. అనుకున్నంతా జరిగింది. లేటెస్ట్ గా వచ్చిన షుగర్ బేబీ సాంగ్ చూస్తుంటే... అందరూ ఊహించిన దానికంటే కాస్తంత ఎక్కువే ఈ సినిమాలో రొమాన్స్ ఉందనిపిస్తోంది. త్రిషపై చిత్రీకరించిన 'షుగర్ బేబీ' సాంగ్ ఈ మధ్యలో వచ్చిన ఆమె పాటల్లో బెస్ట్ అని నెటిజన్స్ అంటున్నారు. ఈ పాట ఇలా విడుదలైందో లేదో సోషల్ మీడియాలో త్రిష సోయగాలను కాప్చర్ చేసేసి... తమకు కావల్సిన రీతిలో పోస్ట్ చేసేసి సెగలు పుట్టించారు కుర్రకారు. త్రిష కూల్ గా వేసిన కొన్ని స్టెప్స్ చూస్తుంటే... తమన్నాకు తానేమీ తక్కువ కాదన్నట్టుగా ఉన్నాయి. తమన్నా స్థాయిలో ఎరోటిక్ స్టెప్స్ త్రిష వేయకపోయినా... తనదైన స్టైయిల్ లో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.

